




సిద్దిపేట సంగారెడ్డి మెదక్

శనివారం 31-1-2026 | పేజీలు : 10


# పుర'పోరు'లో ర్యాలీల హోరు

- చివరి రోజు 92 నామినేషన్లు దాఖలు
- అందోలు- జోగిపేట మున్సిపాలిటీలో మొత్తం 20 వార్డులకు 156 నామినేషన్లు దాఖలు
- పోటాపోటీగా సాగిన ప్రధాన పార్టీల నామినేషన్ల ర్యాలీలు
- కౌన్సిలర్లుగా గెలుపు పై ఎవరి ధీమా వారిదే
- ముగిసిన నామినేషన్ల ప్రక్రియ
- ఓటరు చేతిలో నాయకుల భవిష్యత్తు







సంగారెడ్డి, జనవరి 30 , ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి :- జిల్లాలో జరుగుతున్న మున్సిపల్ ఎన్నికలు స్వేచ్ఛాయుతంగా, నిష్పక్షపాతంగా

2లో



## రహదారుల పెండింగ్ పనులు పూర్తి చేయాలి

రహదారుల పెండింగ్ పనులు పూర్తి చేసి, రోడ్డు ప్రమాదాలను నివారిం చాలనీ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులను ఆదేశించారు.కలెక్టరేట్ లోని మినీ సమావేశ మందిరంలో రహదారుల అధికారులు, పోలీస్ అధికారులు ఇంజనీ రింగ్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడు తూ .. రహదారుల పెండింగ్ పనులు పూర్తి చేసి రోడ్డు ప్రమాదాలను నివారించా లనీ, గుంతలు పూర్చాల ని ,రోడ్లపై సి సి కెమెరాలు, సిగ్నల్స్,సైన్ బోర్డు లు, యు టర్నింగ్ పాయింట్స్ లు, సోలార్ బల్బులు, లాంటి మొదలగు పెండింగ్ పనులు త్వరిత గతిన పూర్తి చేయాలన్నారు.మత్తు పదార్థాలను నిరోధించాలని, మత్తు పదార్థాలపై నిఘా పెంచాలని,పాఠశాల ,కళాశాల స్థాయిలో విద్యార్థులకు మత్తు పదార్థాల పై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాల న్నారు.అనంతరం ఫోక్సో చట్టం, బాల్యవివాహాల నిషేధ చట్టం, ముఖ్యమైన సహాయ హెల్ప్ లైన్ నంబర్ల పోస్టర్లను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ మహేందర్,ఈ ఈ వేణు, డిడబ్ల్యువో హిమా భార్గవి, డి ఎస్ పి లు, రోడ్డు రవాణా అధికారులు, సీనియర్ సిటిజన్స్ తదితరులు పాల్గొన్నారు. రహదారుల పెండింగ్ పనులు పూర్తి చేసి, రోడ్డు ప్రమాదాలను నివారించాలనీ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులను ఆదేశించారు.కలెక్టరేట్ లోని మినీ సమావేశ మందిరంలో రహదారుల అధికారు లు,పోలీస్ ధికారులు ఇంజనీరింగ్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.




## ఎన్నికల ప్రచార ఖర్చులపై పకడ్బందీ నియంత్రణ

### అనుమానాస్పద లావాదేవీలపై గట్టి నిఘా : జిల్లా ఎన్నికల వ్యయ పరిశీలకులు రాకేష్

నిర్వహించేందుకు ఎన్నికల ప్రచార ఖర్చులపై పకడ్బందీగా నియంత్రణ చర్యలు చేపట్టాలని జిల్లా ఎన్నికల వ్యయ పరిశీలకులు రాకేష్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఎన్నికలు పూర్తయ్యే వరకు ఎఫ్ఎస్టి, ఎస్-ఎస్టి, ఏఈఓల బృందాలు అన్నివేళలా అప్రమత్తంగా ఉండాలని స్పష్టం చేశారు.శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఏం.సి.సి., ఎం.సి.ఎం.సి. నోడల్ అధికారులు, ఎఫ్ఎస్టి, ఎస్-ఎస్టి బృందాలు, ఏఈఓలు తదితరులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ఎన్నికల వ్యయ నియంత్రణలో అసిస్టెంట్ ఎక్స్పెండిచర్ అబ్జర్వర్లు (బూజూలు) కీలక పాత్ర పోషిస్తారని పేర్కొన్నారు.

2లో



## 31 వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థిగా తొడుపునూరి శివరామకృష్ణ నామినేషన్

### ఎమ్మెల్యే సహకారంతో అభివృద్ధి కృషి చేస్తా

మెదక్ టౌన్ (ప్రజాజ్యోతి) జనవరి 30: జిల్లా కేంద్రమైన మెదక్ మున్సిపాలిటీలో గురువారం 31 వ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా మాజీ మున్సిపల్ చైర్మన్ తొడుపునూరు చంద్రపాల్ తనయుడుతొడుపునూరి శివరామకృష్ణ భారీ సంఖ్యతొ మహిళలు ర్యాలీగా తరలి వచ్చి అట్టహాసంగా నామినేషన్ వేశారు. ఈ సందర్భంగా అభ్యర్థి శివరామకృష్ణ మాట్లాడుతూ స్థానిక శాసనసభ్యులు డైనమిక్ లీడర్ మైనంపల్లి రోహిత్ రావు నేతృత్వంలో మెదక్ పట్టణాన్ని సుందర నందనవనంగా అభివృద్ధి చేసేందుకు తన వంతు కృషి చేస్తానన్నారు వార్డు సభ్యులు తన గెలుపుకు సహకరించి ఆశీర్వదించాలని కోరారు.అయన వెంట మాజీ మున్సిపల్ చైర్మన్ చంద్రపాల్, పురం వెంకట్ నారాయణ,కొండా శ్రీనివాస్, మాజీ కౌన్సిలర్ నర్వ లక్ష్మీనారాయణ గౌడ్ తదితరులు ఉన్నారు.

## మీసేవ సెంటర్లో ప్రజలకు పారదర్శక సేవలు అందాలి

### తెలంగాణ మీసేవ కమిషనర్ టి రవి కిరణ్



మెదక్ (ప్రజాజ్యోతి) 30 జనవరి : మెదక్ పట్టణంలో మి -సేవ కేంద్రాలలో ప్రజలకు అందుతున్న సేవల నాణ్యతను పరిశీలించేం దుకు గురువారం మీసేవ కమిషనర్ మున్సిపాలిటీ ఎన్నికల సాధారణ పరిశీలకులు మెదక్ జిల్లా కేంద్రంలోని రామాలయం దగ్గర ఉన్న మీసేవ కేంద్రాన్ని రవి కిరణ్ ఆకస్మిక తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. ప్రాథమికంగా మి-సేవ కేంద్రాలలో నిర్వహణ, శుభ్రత, సాంకేతిక వసతులు, సిబ్బంది ప్రవర్తన, మి -సేవ కేంద్రాలలో ప్రజలకు అందు తున్న సేవల నాణ్యతను ప్రాథమికంగా పరిశీలించడం జరిగింది అన్నారు. ప్రజలను మోసగించకుండా పారదర్శక తతో పనిచేయాలనీ,ప్రతి వినియోగదారుని పట్ల మర్యాదగా వ్యవహరించా లని తెలిపారు మీసేవ కేంద్రాలలో వున్న సూచిక బోర్డులు, సేవల జాబితా, సేవలకు సంబంధించి రుసుముల వివరాలు స్పష్టంగాప్రదర్శించబడుతున్నాయా లేదానేది కూడా తనిఖీ చేయడం జరిగింద న్నారు. ప్రజలకు సేవలపై అవగాహన కల్పించే విధంగా వివిధ సేవలకు సంబంధిం చిన రుసుముల వివరాలు అందుబాటులో ఉంచాలని అధికారులను ఆదేశించా మన్నారు.ఈ కార్యక్రమంలో తహసిల్దార్ లక్ష్మణ్ బాబు మీ సేవ కేంద్రం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పుర'పోరు'లో ర్యాలీల హోరు

**అందోలు, జనవరి30,** (ప్రజాజ్యోతి):అందోలు-జోగిపేట మున్సిపాలిటీ ఎన్నికల్లో చివరి రోజు పోటీ చేస్తున్న అభ్యర్థుల ర్యాలీల హోరు కొనసాగింది. ఒకరిని మించి ఒకరు పోటాపోటీగా ర్యాలీలు నిర్వహించారు. డప్పు చప్పుళ్లతో కొందరు, డీజే లోతో మరికొందరు నాయకులు నామినేషన్లు వేసేందుకు భారీ ర్యాలీలతో అభిమానుల కేరింతలు, నృత్యాలు, టపాసుల మోత మోగిస్తూ నామినేషన్ల కేంద్రం వద్దకు చేరుకోగా ఇంకొందరు సాదా సీదాగా వచ్చి నామినేషన్లు వేశారు. ప్రధాన పార్టీల నుండి మొదటిరోజు 18 నామినేషన్లు రాగా, రెండవ రోజు 45 నామినేషన్లు దాఖలు అయ్యాయి. శుక్రవారం నామినేషన్ల ప్రక్రియకు చివరి రోజు కావడంతో ఏకంగా 92 నామినేషన్లు దాఖలు అయ్యాయి. మొత్తంగా 20 వార్డులకు గాను బిజెపి పార్టీ నుండి 40, కాంగ్రెస్ పార్టీ నుండి 57, బిఆర్ఎస్ పార్టీ నుండి 42, స్వతంత్ర అభ్యర్థుల నుండి మరో 17 నామినేషన్లతో మొత్తం 156 నామినేషన్లు దాఖలయ్యాయి.

**ట్యాక్స్ ల రూపంలో ఎన్నికలు తెచ్చిన కాసులు**

ఎన్నికల సందర్భంగా పోటీలో ఉండే అభ్యర్థులు నామినేషన్ పత్రాలతో పాటు నో డ్యూ సర్టిఫికెట్లు సమర్పించాల్సి ఉండగా ఆ పత్రాలను పొందేందుకు ఎన్నికల బరిలో నిలిచే అభ్యర్థులు మున్సిపాలిటీకి ఆయా టాక్సీలను చెల్లించడం ద్వారా భారీగా కాసులు వచ్చాయి. వివిధ విభాగాల కింద మున్సిపాలిటీకి వచ్చిన టాక్స్ ల వివరాలు: ప్రాపర్టీ టాక్స్ కింద రూ.94,295 రాగా, వాటర్ ట్యాక్స్ రూపంలో రూ.4,17,340 వచ్చాయి. వ్యాపార లైసెన్సుల ద్వారా రూ.11,450 లతో కలిపి మొత్తం 5,23,085 రూపాయల ఆదాయం మున్సిపాలిటీకి చేకూరింది.

**వినూత్నంగా ఎడ్ల బండి పై వచ్చి**

12వ వార్డు అభ్యర్థి కొరబోయిన సరస్వతి పోచయ్య వినూత్నంగా ఎడ్లబండి పై ఊరేగింపుగా నామినేషన్లు స్వీకరించే కేంద్రానికి వచ్చి నామినేషన్ వేశారు. కాలనీకి చెందిన ప్రజలు పార్టీ కార్యకర్తలు, మహిళలతో కలిసి కొరబోయిన సరస్వతి ఎడ్ల బండి పై ఊరేగింపుగా బయలుదేరి బ్యాండ్ బాజాలతో, టపాసుల హోరులో, యువకుల నృత్యాలతో, అభిమానుల కేరింతల నడుమ జోరుగా సాగిన ఊరేగింపు క్లాక్ టవర్ మీదుగా హనుమాన్ చౌరస్తా వరకు కొనసాగింది. అనంతరం నామినేషన్ సెంటర్ వద్దకు చేరుకొని రిటర్నింగ్ అధికారులకు నామినేషన్ పత్రాలను అందజేశారు. వినూత్న రీతిలో ఎడ్ల బండి పై వచ్చి అందరి దృష్టిని ఆకర్షించిన కొరబోయిన సరస్వతి పోచయ్య ల గెలుపు అవకాశాలపై పేటలో జోరుగా చర్చ జరిగింది. కాగా అందోలు జోగిపేట మున్సిపాలిటీ చైర్మన్ పీఠం కోసం అధికార కాంగ్రెస్ పార్టీ 20వ వార్డు నుండి బరిలోకి దిగుతున్న క్రిష్ణా రెడ్డిని ముందుగానే చైర్మన్ అభ్యర్థి గా ప్రకటించడంతో మున్సిపల్ చైర్మన్ పీఠం కోసం నాయకుల మధ్య పోటీ లేకుండా పోయింది.

## రహదారుల పెండింగ్ పనులు పూర్తి చేయాలి

మెదక్ (ప్రజాజ్యోతి) జనవరి 30: ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడు తూ .. రహదారుల పెండింగ్ పనులు పూర్తి చేసి రోడ్డు ప్రమాదాలను నివారించా లనీ, గుంతలు పూర్చాల ని,రోడ్లపై సిసి కెమెరాలు ,సిగ్నల్స్ ,సైన్ బోర్డు లు, యు టర్నింగ్ పాయింట్స్ లు, సోలార్ బల్బులు, లాంటి మొదలగు పెండింగ్ పనులు త్వరిత గతిన పూర్తి చేయాలన్నారు. అనంతరం ఫోక్సో చట్టం, బాల్యవివాహాల నిషేధ చట్టం, ముఖ్యమైన సహాయ హెల్ప్ లైన్ నంబర్ల పోస్టర్లను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ మహేందర్,ఈ ఈ వేణు, డిడబ్ల్యువో హిమా భార్గవి, డి ఎస్ పి లు, రోడ్డు రవాణా అధికారులు, సీనియర్ సిటిజన్స్ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల ప్రచార ఖర్చులపై పకడ్బందీ నియంత్రణ



### అనుమానాస్పద లావాదేవీలపై గట్టి నిఘా : జిల్లా ఎన్నికల వ్యయ పరిశీలకులు రాకేష్

ఎన్నికల ప్రచార ఖర్చులు ప్రతి అభ్యర్థి ఖాతాలో ఖచ్చితంగా నమోదు చేయాలని, ఎన్నికలను ప్రభావితం చేసే ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా పరిశీలించాలని సూచించారు. డబ్బు, మద్యం, విలువైన వస్తువులు తదితరాలను అక్రమంగా పంపిణీ చేయకుండా కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.అనుమానాస్పద లావాదేవీలు, బల్క్‌గా సరఫరా అవుతున్న వస్తువులు, నగదు కదలికలపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. వ్యయ నియంత్రణ లో భాగంగా ఎస్ఎస్టి, ఎఫ్ఎస్టి బృందాలు పరస్పర సమన్వయం తో పని చేస్తూ గట్టి నిఘా కొనసాగించాల న్నారు. ఎన్నికల ఫిర్యాదులు అందిన వెంటనే స్పందించి తక్షణ చర్యలు తీసుకోవాలని సూచించారు.అదేవిధంగా మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్‌ను పకడ్బందీగా అమలు చేయాలని, ఏ చిన్న ఉల్లంఘనకైనా చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని సూచించారు. ఆయా అధికారులు సమిష్టిగా పనిచేసినప్పుడే ఎన్నికల ప్రక్రియ పారదర్శకంగా సాగుతుం దని తెలిపారు. జడ్పీ సీఈవో జానకి రెడ్డి, ఎక్సైజ్ శాఖ అడిషనల్ సూపరింటెండెంట్, డిసిఓ కిరణ్ కుమార్, ఎం.సి.సి నోడల్ అధికారి జగదీష్, ఎం.సి.ఎం.సి నోడల్ అధికారి విజయలక్ష్మి, ఎల్‌డిఎం నర్సింగ్ రావు ,అసిస్టెంట్ ఎక్స్పెండిచర్ అబ్జర్వర్లు, ఎస్ఎస్టి, ఎఫ్ఎస్టి బృందాలు, ఎన్నికల విభాగపు అధికారులు పాల్గొన్నారు.

# భారీ ఊరేగింపు తో నామినేషన్ వేసిన మీనా సునీల్ కుమార్

**-నామినేషన్ సందర్భంగా గరుడ ఆంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు**



అందోలు, జనవరి30, (ప్రజాజ్యోతి): అందోలు- జోగిపేట మున్సిపాలిటీ పరిధిలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన 9వ వార్డు అభ్యర్థి తుపాకుల మీనా సునీల్ కుమార్ శుక్రవారం భారీ ఊరేగింపుతో నామినేషన్ వేశారు. 9వ వార్డు పరిధిలోని టిటిడి కళ్యాణమండపంలో ఉన్న శ్రీ మహంకాళి అమ్మవారు, గరుడ ఆంజనేయ స్వామి వారల పాదాల చెంత నామినేషన్ పత్రాలను ఉంచి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వార్డు ప్రజలు, మహిళలు, పార్టీ కార్యకర్తలు, అభిమానులు నాయకులతో కలిసి ఊరేగింపుగా బయలుదేరి హౌసింగ్ బోర్డ్ చౌరస్తా గుండా బసవేశ్వరుడి విగ్రహం వద్దకు చేరుకుని విగ్రహానికి పూలమాలలు వేసి, హనుమాన్ చౌరస్తా మీదుగా మున్సిపల్ ఆఫీసు వరకు ర్యాలీ కొనసాగింది. ర్యాలీ ఆద్యాంతం బ్యాండ్ చప్పుళ్లతో టపాసులు కాల్చుతూ యువకుల నృత్యాలతో అభిమానుల నినాదాల మధ్య ర్యాలీ ఘనంగా సాగింది. నామినేషన్ పత్రాలను మున్సిపాలిటీ ఆఫీసులో దాఖలు చేసి మీనా సునీల్ కుమార్ తమ అభ్యర్థిత్వాన్ని ధృవపరుచుకున్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎస్ కృష్ణారెడ్డి, సురేందర్ గౌడ్, మల్లయ్య, సురోత్తంరెడ్డి, భూమ్ రెడ్డి, మాల సంతోష్, అనిల్ రాజ్, అప్సర్, దశరథ్, రెడ్డిపల్లి శ్రీనివాస్, తుపాకుల శేఖర్, మహేష్, రాజు, మహిళా సోదరీమణులు మంజుల, మమత, శారద, దుర్గమ్మ, పోచమ్మ, ప్రమీల తదితర కాలనీ వాసులు, ప్రజలు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, యువకులు, మహిళలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.



## యువత క్రీడల పట్ల ఆసక్తి పెంచుకోవాలి

**అల్లాదుర్గం జనవరి 30 (ప్రజాజ్యోతి)** యువత క్రీడల పట్ల ఆసక్తి పెంచుకోవాలని వట్టిపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల లక్ష్మి శేషారెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రమైన అల్లాదుర్గం లో సీఎం కప్పు వాలీబాల్ టోర్నమెంట్ కు ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడుతూ యువత క్రీడల్లో రాణించి అద్భుతమైన ప్రతిభను చూపి మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని సూచించారు. అనంతరం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొప్పుల శేషారెడ్డి ముందుగా క్రీడాకారులకు అభినందనలు తెలిపి టాస్ వేసి తొలి మ్యచిని ప్రారంభించారు. వాలీబాల్ ఆడి క్రీడాకారుల్లో ఉత్సాహాన్ని నింపారు. ఈ సందర్భంగా శేషారెడ్డి యువతను ఉద్దేశించి మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసంతో పాటు శారీరకధృఢత్వ ని క్రమశిక్షణనీ పెంచుతాయని పేర్కొన్నారు గెలుపు ఓటముల కంటే క్రీడ స్ఫూర్తితో ఆడటం ముఖ్యమని యువతకు సూచించారు. ఈ కార్యక్రమం లో ఎంపీడీవో వేద ప్రకాష్ రెడ్డి, తాసిల్దారు మల్లయ్య, ఎంఈఓ లక్ష్మణ్, స్కూల్ హెడ్ మాస్టర్ పిచ్చయ్య , ఉపాధ్యాయులు, మండల ప్రధాన కార్యదర్శి బాలకిషన్, ఉప సర్పంచ్ పాండు,సోషల్ మీడియా కోఆర్డినేటర్ జైపాల్, శ్రీకాంత్,క్రీడాకారులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## 27 వ వార్డు బీఎస్పీ అభ్యర్థిగా గంటని శాంతమ్మ

**స్వయం పరిపాలన దిశగా బిఎస్పిజిల్లా అధ్యక్షులు స్వామి దాస్**



మెదక్ టౌన్ (ప్రజాజ్యోతి) జనవరి 30: జిల్లా కేంద్రమైన మెదక్ మున్సిపాలిటీ లో గురువారం 27 వ వార్డు బహుజన్ సమాజ్ పార్టీ అభ్యర్థిగా గంటని శాంతమ్మ నామినేషన్ వేశారు. మెదక్ జిల్లాలో నాలుగు మున్సిపాల్టీ లలో బహుజన్ సమాజ్ పార్టీ అభ్యర్థులను బరిలోకి దించింది ఈ సందర్భంగా మెదక్ జిల్లా అధ్యక్షులు స్వామిదాసు మాట్లాడుతూ రానున్న రోజులలో మెజారిటీగా ఉన్న బహుజనులదే రాజ్యాధికారం స్వయం పాలన దిశగా బహుజన సమాజం సంయుక్తమైతుందన్నారు. ఈ కార్యక్రమానికి బహుజన్ సమాజ్ పార్టీ జోనల్ ఇన్చార్జ్ గొల్ల సతీష్ ముఖ్యఅతిథిగా విచ్చేశారు ఈ సందర్భంగా జోన్ ఇన్చార్జి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో బహుజనుల బలిదానాలతో తెలంగాణను సాధించుకుం దాం ఇప్పుడు తెలంగాణ రాష్ట్రంలో బహుజనులకు రాజ్యాధికారం సకల సమస్యలకు పరిష్కారం లభిస్తుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు డి సిద్ధిరాములు, సీనియర్ సలహాదారుడు ఎర్రశంకర్, యువ నాయకుడు విద్యావేత్త అప్పాజీపల్లి సురేష్, ఎన్ డైనమిక్ ఆనంద్, గంటని శివ, సున్నాల భాస్కర్ అభిలాష్ తదితరులు పాల్గొన్నారు పాల్గొన్నారు.

# వార్డును సమూలంగా అభివృద్ధి చేస్తాం

**కాంగ్రెస్ సీనియర్ నాయకురాలు సవిత్రమ్మ**

**4 వ వార్డు రాంజోల్ నుంచి కౌన్సిలర్ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు**



జహీరాబాద్, జనవరి 30( ప్రజా జ్యోతి న్యూస్ ) 4వ వార్డును సమూలంగా అభివృద్ధి చేసి, పట్టణం లోనే ఆదర్శ వార్డుగా నిలబెట్టేందుకు అహర్నిశలు కృషి చేస్తామని, కాంగ్రెస్ పార్టీ విజయం కోసం అందరూ సైనికుల్లా పనిచేసి రాష్ట్ర ప్రభుత్వం అంద జేస్తున్న సంక్షేమ పథకాలకు కృతజ్ఞతగా మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి విజయం కట్టబెట్టాలని మాజి ఎంపిటిసి అల్గోల్ సవిత్రమ్మ అన్నారు. శుక్రవారం పట్టణంలోని మున్సిపాలిటీ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకురాలు సవిత్రమ్మ పట్టణంలోని 4 వ వార్డు నుంచి తన నామినేషన్ ఫారం ను దాఖలు చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు రవి కుమార్ మాట్లాడుతూ 2023 అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు, గ్యారెంటలను అమలు చేస్తూ ఇప్పటివరకు ఒక్క హామీని విస్మరించలేదని, మంత్రి దామోదర్ రాజనర్సింహ, స్థానిక ఎంపీ సురేశ్ షెట్కార్, ఇంచార్జ్ డా.చంద్రశేఖర్ ల కృషితో 4వ వార్డు అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తామని తెలిపారు. కాంగ్రెస్ నాయకులు మవుర్ మల్లన్న, అల్గోల్ మల్లన్న, చౌల సంజీవ్ రెడ్డి, పిట్టల రవీందర్, మునిపల్లి రచన్న, మవుర్ వెంకట్, శ్రీశైలం, నర్సింలు, ఉమాకాంత్, సిద్దు, చంద్రకళ, భాగ్యమ్మ, శ్రావణి, అనుషమ్మ, రాధిక, హరిణి నాయకులు, కార్యకర్తలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# వార్డు ప్రజల అభివృద్ధియే లక్ష్యంగా పనిచేస్తా

**వార్డుల ప్రజలు సహకరించి గెలిపించాలి**

**బీఆర్ఎస్ అభ్యర్థి బండి జ్యోతి**



మెదక్ (ప్రజాజ్యోతి ) జనవరి 30: వార్డులో నెలకొన్న సమస్యల పరిష్కారానికి, అలాగే ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలకు అందించేందుకు కృషి చేస్తాను అలాగే మాజీ మంత్రి హరీష్‌రావు, మాజీ ఎమ్మెల్యే బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు పద్మాదేవేందర్ రెడ్డి, ఎమ్మెల్సీ శేరి సుభాష్ రెడ్డిల సహకారంతో వార్డును అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని 28 వ వార్డుబి ఆర్ ఎస్ అభ్యర్థి బండి జ్యోతి స్పష్టం చేశారు. గురువారం నామినేషన్ వేసిన అనంతరం మాట్లాడుతూ స్థానికురాలినైన నేను మన వార్డులోనే మీ అందరికి ఎల్ల వేళల అందుబాటులో ఉంటాను. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీల పేరుతో ప్రజలను మోసం చేసిందని ఆరోపించారు. ఇప్పటి వరకు కొత్త పెన్షన్లు లేవు. ఉన్న వాటిని పెంచడంలేదు. రూ.2500 లు అది లేదు. ఇక సంక్షేమ పథకాల జాడేలేదు. కాబట్టి పట్టణంలోని అన్ని వార్డులలో మళ్లీ బీఆర్ఎస్‌ను గెలిపించుకొని కాంగ్రెస్ కు తగిన బుద్ది చెబుదామన్నారు. మెదక్ మున్సిపాలిటీపై బీఆర్ఎస్ జెండా ఎగురవేసి అభివృద్ధి సాధించుకుందామన్నారు. కావున వార్డు ప్రజలంతా నాపై నమ్మకంతో ఓటేసి గెలిపించగలరని కోరారు.



## సమ్మక్క-సారలమ్మ జాతరలో పాల్గొన్న నర్సాపూర్ ఎమ్మెల్యే వాకిటి సునీతాలక్ష్మారెడ్డి

శివ్వంపేట ప్రజాజ్యోతి జనవరి 30:శివ్వంపేట మండలం చిన్నగొట్టిముక్కుల గ్రామ శివారులోని చాకరిమెట్ల అటవీ ప్రాంతంలో వెలసిన శ్రీ సమ్మక్క--సారలమ్మ తల్లిని జాతర నిర్వాహకులు నర్సిములు దంపతులతో కలిసి శుక్రవారం ఎమ్మెల్యే దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అమ్మవారి చల్లని దీవెనలతో రైతులంతా పాడి పంటలతో ఆనందంగా,సుభిక్షంగా ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు.అనంతరం జాతర నిర్వాహకులు నర్సిములు దంపతులు ఎమ్మెల్యేకు అమ్మవారి ప్రసాదాన్ని అందజేసి, శాలువాలతో ఘనంగా సన్మానించారు. చిన్నగొట్టిముక్కుల సర్పంచ్ నారాయణరావు,మండల పార్టీ అధ్యక్షులు రమణ గౌడ్,మాజీ జడ్పీ కో-ఆప్షన్ సభ్యులు మన్సూర్,గొల్ల చంద్రకళ--శ్రీశైలం,బొల్ల బిక్షపతి,మర్రి మహేందర్ రెడ్డి,టిక్యా దేవమ్మగూడ సర్పంచ్ తేజస్విని రాజేందర్ నాయక్, ప్రభాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## 70లక్షల గంజాయి స్వాధీనం..

**కల్హే ర్. 30. జనవరి** ప్రజా **జ్యోతి** సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ మండలంలోని పంచగామ శివారులో అక్రమంగా సాగు చేస్తున్న గంజాయిపై ఎక్సైజ్ పోలీసులు మెరుపు దాడి చేశారు. ఈ దాడుల్లో70 లక్షల విలువైన 678 గంజాయి మొక్కలు, 18 కిలోల ఎండు గంజాయి, ఒక కిలో విత్తనాలతో పాటు ?30 వేల నగదును సీజ్ చేసినట్లు ఎక్సైజ్ డీటీఎఫ్ దుబ్బాక శంకర్ తెలిపారు. నిందితుడు నాగయ్యను అదుపులోకి తీసుకున్నారు. గంజాయి సాగు చేస్తే కఠిన చర్యలు తప్పవని రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న పలు రకాల సబ్సిడీ సేవలను గాని కోల్పోతారని గంజాయి సాగు చేస్తున్న భూమిని నిషేధిత భూమిగా గుర్తించడం జరుగుతుంది . గంజాయి రాష్ట్ర ప్రభుత్వం చే అందిస్తున్న పలు సబ్సిడీలకు దూరం అవుతారని గంజాయి పండించడం చాలా పెద్ద నేరమని కానా ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని ఎవరైనా తమ పరిసరాల్లో గంజాయి మొక్కలను పెంచుతున్నట్లు ఉంటే దగ్గర్లోని ఎక్సైజ్ అధికారులకు తెలిపాలని కావున అట్టి వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోబడును ఆయన హెచ్చరించారు.

### 70లక్షల గంజాయి స్వాధీనం ..పంచగామ శివారులో ఘటన



నారాయణఖేడ్ జనవరి 30 (ప్రజా జ్యోతి) సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ మండల పరిధిలోని పంచగామ శివారులో భారీగా గంజాయి సాగు వ్యవహారం వెలుగులోకి వచ్చింది.అవుటి నాగయ్య అనే వ్యక్తి తన వ్యవసాయ పొలంలో గంజాయి మొక్కలను అంతర పంటగా సాగు చేస్తున్నాడన్న నమ్మదగిన సమాచారంమేరకు శుక్రవారం జిల్లా టాస్క్ ఫోర్స్ (డిటిఎఫ్) సిబ్బంది ఆకస్మిక దాడులు నిర్వహించారు.ఈ దాడుల్లో 600 గంజాయి మొక్కలు, 17.741 కిలోల ఎండు గంజాయి,0.897 కిలోల గంజాయి విత్తనాలు,రూ.30 వేల నగదు,ఒక మొబైల్ ఫోన్‌ను అధికారులు స్వాధీనం చేసుకున్నారు. నిందితుడు అవుటి నాగయ్యను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు జిల్లా టాస్క్ ఫోర్స్ సీఐ శంకర్ తెలిపారు.సుమారు రూ.70 లక్షలు ఉంటుందని వెల్లడించారు.

# గెలుపు ఓటములు సాజమే

**సీఎం కప్ విజేతలకు బహుమతులు ప్రధానం**

**సర్పంచుల ఫోరం జిల్లా ఉపాధ్యక్షుడు చంద్రం కృష్ణ గౌడ్**



కౌడిపల్లి ప్రజా జ్యోతి జనవరి30 క్రీడలలో గెలుపు ఓటములు సహజమని విద్యార్థులు చదువుతోపాటు క్రీడలలో రాణించాలని కౌడిపల్లి గ్రామ సర్పంచ్ మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు జిల్లా సర్పంచుల ఫోరం ఉపాధ్యక్షుడు చంద్రం కృష్ణ గౌడ్ విద్యార్థులకు సూచించారు శుక్రవారం మండల కేంద్రమైన కౌడిపల్లి లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న సీఎం కప్ మండల స్థాయి క్రీడా పోటీల ముగింపు కార్యక్రమంలో గెలుపొందిన క్రీడాకారులకు బహుమతులు ప్రధానం చేశారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా చంద్రం కృష్ణ గౌడ్ హాజరై ఎంపీడీవో శ్రీనివాస్ తహసిల్దార్ కృష్ణ, రైయిలాపూర్ మాజీ సర్పంచ్ కుర్మ శేకులు తో కలిసి విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ కృష్ణ గౌడ్ మాట్లాడుతూ విద్యార్థులు క్రీడలలో రాణించాలన్నారు.మండల స్థాయి క్రీడా విజేతలు కబడ్డీ( మహిళా) ప్రథమ స్థానం



,భుజరంపేట్ ద్వితీయ స్థానం రాయిలాపూర్ ,వాలీబాల్ మహిళ విభాగంలో ప్రథమ స్థానం భుజరంపేట్ ద్వితీయ స్థానం వెల్మకన్న వాలీబాల్ పురుష విభాగంలో ప్రథమ స్థానం రైయిలాపూర్ ద్వితీయ స్థానం కౌడిపల్లి కోకో మహిళ విభాగంలో ప్రథమ స్థానం సలాబాత్ పూర్ ద్వితీయ స్థానం వెల్మకన్న కోకో పురుషుల విభాగంలో ప్రథమ స్థానం సలాబత్పూర్ ద్వితీయ స్థానం వెల్మకన్న నిలిచాయి.ఈ కార్యక్రమంలో పీడీలు విజయకృష్ణ , శేఖర్ పూర్ణచంద్, పి ఈ టి లు కృష్ణ గౌడ్ ,హాజీమ్ విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ టెన్త్ టాపర్లకు శ్రీరామ్ లైఫ్ రూ.2.2 కోట్ల నగదు బహుమతులు

## బ్రాంచ్ మేనేజర్ రవి

శివ్వంపేట ప్రజాజ్యోతి జనవరి 30: తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పదవ తరగతి చదువుతున్న ప్రతిభావంతులైన విద్యార్థిని,విద్యార్థులకు శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ సంస్థ నగదు బహుమతుల ద్వారా ప్రోత్సాహం అందించనున్నట్లు సుచిత్ర (తూప్రాన్) బ్రాంచ్ మేనేజర్ రవి తెలిపారు.శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ సంస్థ ఆదేశాల మేరకు శివ్వంపేట మండలంలోని చెంది జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉద్యోగి అభిలాష ఆధ్వర్యంలో శుక్రవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా మేనేజర్ రవి మాట్లాడుతూ, విద్యాభివృద్ధే లక్ష్యంగా తమ సంస్థ రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల్లో పదవ తరగతిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన



విద్యార్థులకు మొత్తం రూ.2.2 కోట్ల నగదు బహుమతులు అందించనున్నట్లు తెలిపారు.రాష్ట్రస్థాయిలో పదవ తరగతిలో మొదటి స్థానంలో నిలిచిన టాపర్‌కు రూ.5 లక్షల నగదు బహుమతి,రెండవ స్థానంలో నిలిచిన విద్యార్థికి రూ.3 లక్షలు అందజేయనున్నట్లు చెప్పారు. అదేవిధంగా ప్రతి జిల్లా టాపర్‌కు రూ.2 లక్షలు, తెలంగాణలోని 119 నియోజక వర్గాల్లో ప్రతి నియోజకవర్గ టాపర్‌కు రూ.1 లక్ష, ప్రతి మండల స్థాయిలో మొదటి స్థానంలో నిలిచిన విద్యార్థికి రూ.10,000 నగదు బహుమతి ఇవ్వనున్నట్లు వివరించారు.“విద్యార్థులు బాగా చదివి విజేతలుగా నిలవాలి” అనే నినాదంతో రాష్ట్రవ్యాప్తంగా ఈ కార్యక్రమాన్ని అమలు చేస్తున్నామని తెలిపారు. పదవ తరగతి పరీక్షల్లో విద్యార్థులు కష్టపడి చదివి తమ ప్రతిభను చాటాలని, చదువును మధ్యలో మానకుండా ఉన్నత విద్యను కొనసాగించి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆయన సూచించారు. చెంది హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు సురేందర్, ఉద్యోగి అభిలాష్,ఉపాధ్యాయ బృందం, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా విద్యార్థులకు కరపత్రాలను పంపిణీ చేశారు.

## బడుగు బలహీన వర్గాల అభివృద్ధి

### బీఎస్పీ తోనే సాధ్యం మున్సిపల్ 7వ వార్డ్ నామినేషన్



నారాయణఖేడ్ జనవరి 30 (ప్రజా జ్యోతి) బడుగు బలహీన వర్గాల అభివృద్ధి బీఎస్పీ తోనే సాధ్యం అని మున్సిపల్ 7వ వార్డ్ నామినేషన్ వేశామని అత్యధిక మెజార్టీ తో బిఎస్పిని గెలిపించాలని 7వ వార్డ్ మున్సిపల్ ప్రజలకు బీఎస్పీ జిల్లా ఉపాధ్యక్షులు, రిటైర్డ్ ఏఎస్ఐ బోర్గి భీమన్న, బీఎస్పీ విజ్ఞప్తి చేశారు. నారాయణఖేడ్ బహుజన సమాజ్ పార్టీ (బీఎస్పీ) తరఫున మున్సిపల్ 7వ వార్డ్ అభ్యర్థిగా శివకుమార్ ముదిరాజ్ నేడు నామినేషన్‌ను విజయవంతంగా దాఖలు చేశారు.ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో నారాయణఖేడ్ ఇంచార్జ్ అనుముల తుకారం, ఉపాధ్యక్షులు మైత్రి సాయిలు తదితర పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని అభ్యర్థికి పూర్తి మద్దతు ప్రకటించారు.

## సంతోషిమాత ఆలయంలో ప్రత్యేక పూజలు



శివ్వంపేట ప్రజాజ్యోతి జనవరి 30: శివ్వంపేట మండల కేంద్రంలోని సంతోషిమాత దేవాలయంలో శుక్రవారం సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా సంతోషిమాత అమ్మవారికి పంచామృతాలు,పవిత్ర జలాలతో ప్రత్యేక అభిషేక పూజలు నిర్వహించినట్లు ఆలయ పూజారి శాస్త్రుల శ్రీ హర్ష తెలిపారు.భక్తులు అమ్మవారికి పలు విధాల ద్రవ్యాలు,గాజులు,పసుపు,కుంకుమ, పట్టు వస్త్రాలు,ఒడిబియ్యం సమర్పించి, రకరకాల సుగంధ పుష్పాలతో ప్రత్యేక అలంకరణ చేశారు.అనంతరం ధూప,దీప నైవేద్యాలు సమర్పించి మంగళహారతి ఇచ్చారు.పూజల అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందారు.



## ముగిసిన నామినేషన్ల పర్వం 24 బిజెపి అభ్యర్థి పాలెంకర్ పద్మ

జహీరాబాద్, జనవరి 30( ప్రజా జ్యోతి న్యూస్ )పట్టణ పురపాలక ఎన్నికల నామినేషన్ల స్వీకరణ శుక్రవారంతో 24 వార్డ్ బిజెపి అభ్యర్థి పాలెంకర్ పద్మ నామినేషన్ దాఖలు చేశారు. వారి వెనుక బిజెపి నాయకుడు పాలెంకర్ సంతోష్ కాలోని వాసులు పాల్గొన్నారు అని తెలియజేశారు. అభ్యర్థుల మద్దతుదారులతో పరిసర ప్రాంతాలన్నీ కోలాహలంగా మారాయి. పోలీసులు ఎటు వంటి అవాంఛనీయ సంఘటనలు జరగ కుండా కట్టుదిట్టమైన బందోబస్తు నిర్వహించారు. అభ్యర్థి తోపాటు పాలిశీకార్ మహేష్, చిరంజీవి, డప్పు విజయ్, సంతోష్ తదితరులు ఉన్నారు.

## తండ్రి లేని పిల్లలకు నిత్యావసర వస్తువుల పంపిణీ



సిర్గాపూర్ జనవరి 30 (ప్రజాజ్యోతి): సంగారెడ్డి జిల్లా సిర్గాపూర్ మండల పరిధిలోని కడ్పుల్ గ్రామాని కి చెందిన కీర్తిశేషులు చాకలి లక్ష్మణ్ పిల్లలకు మధు, వాహినికి ఎన్.టీ.టీ.డి.ఏ.టీ.ఏ సాఫ్ట్వేర్ సంస్థ డైరెక్టర్ తిప్ప రాజు ప్రసాద్ సౌజన్యంతో ఇంటి బాధ్యతలు మోసే తండ్రిని కోల్పోయిన పిల్లలకు నిత్యావసర వస్తువుల పంపిణి చేశారు. ధాత తిప్ప రాజు ప్రసాద్, చంద్ర శేఖర్ ఆచార్యకు గ్రామ పెద్దలు హృదయ పూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పరమేశ్వర్, సొసైటీ ఛైర్మెన్ ప్రతాప్ రెడ్డి, పండరి మనోహర్ రెడ్డి, అంజయ్య తదితరులు పాల్గొన్నవారు.

## విద్యార్థులు చదువు--క్రీడల్లో సమానంగా రాణించాలి : ఎమ్మార్వో కమలాద్రి చారి



**శివ్వంపేట ప్రజాజ్యోతి జనవరి 30:** ఎమ్మార్వో కమలాద్రి చారి మాట్లాడుతూ,విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించి శారీరకంగా, మానసికంగా బలంగా ఎదగాలని సూచించారు.క్రీడలు క్రమశిక్షణ,జట్టు భావం,నాయకత్వ లక్షణాలను పెంపొందిస్తాయని పేర్కొన్నారు. మండలంలోని శివ్వంపేట,గోమారం, దొంతి,పిల్లుట్ల,రత్నాపూర్ క్లస్టర్లకు చెందిన విద్యార్థులు పాల్గొన్నారు. వాలీబాల్ పోటీల్లో బాలుర విభాగంలో దొంతి గ్రామ విద్యార్థులు ప్రథమ స్థానం, గోమారం విద్యార్థులు ద్వితీయ స్థానం సాధించారు. బాలికల విభాగంలో గోమారం విద్యార్థినులు ప్రథమ స్థానం కైవసం చేసుకున్నారు.అలాగే ఖో-ఖో పోటీల్లో బాలుర విభాగంలో శివ్వంపేట ప్రథమ స్థానం,పిల్లుట్ల ద్వితీయ స్థానం సాధించగా,బాలికల విభాగంలో గోమారం ప్రథమ స్థానం,కొంతన్‌పల్లి ద్వితీయ స్థానం దక్కించుకున్నాయి. విజేతలైన క్రీడాకారులకు ఎమ్మార్వో కమలాద్రి చారి, శివ్వంపేట మండల ఎమ్మార్వో కమలాద్రి చారి,ఎంఈఓ బుచ్చ నాయక్, కలిసి ప్రారంభించారు.తిరుపతిరెడ్డి,ఎంఈఓ బుచ్చ నాయక్, మాజీ ఏఎంసీ వైస్ చైర్మన్ మాధవరెడ్డి,కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు సుధీర్ రెడ్డి చేతుల మీదుగా బహుమతులు అందజేశారు.



# గ్రామ సమస్యల పరిష్కారానికే తొలి ప్రాధాన్యత

**- గ్రామసభలో సర్పంచ్ సునిత మహిపాల్**

**- వార్డుల వారీగా సమస్యలపై గ్రామస్తుల ఫిర్యాదులు**



అందోలు, జనవరి30, (ప్రజాజ్యోతి): గ్రామ సమస్యల పరిష్కారానికే తాము అధిక ప్రాధాన్యత ఇవ్వనున్నట్లు సర్పంచ్ సునితా మహిపాల్ అన్నారు. అందోల్ మండలం కన్సాన్ పల్లి గ్రామంలో నూతనంగా ఎన్నికైన సర్పంచ్ సునిత మహిపాల్ అద్యక్షతన నిర్వహించిన తొలి గ్రామసభ శుక్రవారం గ్రామ పంచాయతీ ఆవరణలో జరిగింది. ఈ సందర్భంగా గ్రామస్తులు చెప్పిన సమస్యలను వార్డుల వారీగా నోట్ చేసుకున్నారు. గ్రామ సభలో ప్రధానంగా పారిశుధ్య నిర్వహణ, త్రాగునీటి సమస్య లపై ప్రజల నుండి ఫిర్యాదులు వెల్లువెత్తాయి. వీటితోపాటు వీధి దీపాలు, డ్రైనేజీల నిర్మాణం, సిసి రోడ్ల నిర్మాణం వంటి సమస్యలు చర్చకు వచ్చాయి. అనంతరం సర్పంచ్ సునిత మహిపాల్ వార్డు మెంబర్లు, ప్రజల నుండి వచ్చిన ఫిర్యాదులపై స్పందిస్తూ.. గ్రామస్తుల ప్రధాన అవసరాలైన తాగునీటి సరఫరా, పారిశుధ్య నిర్వహణ కోసం అధిక నిధులు వెచ్చించనున్నట్లు తెలిపారు. రానున్న వేసవిని దృష్టిలో ఉంచుకుని మంచినీటి సమస్య తలెత్తకుండా అవసరమైన జాగ్రత్తలు తీసుకుంటామన్నారు. మురుగునీటి నిర్వహణ కోసం డ్రైనేజీల నిర్మాణం విడతలవారీగా చేపడతామన్నారు. తక్షణమే గ్రామంలో అవసరమైన చోట వీధి బల్బులు ఏర్పాటు చేస్తామన్నారు. గడిచిన నెల రోజుల్లో డ్రైనేజీల పూడికలు తీయించి గ్రామంలో ఎక్కడా మురుగునీరు పేరుకు పోకుండా చర్యలు తీసుకున్నామన్నారు. గ్రామ ప్రజల సంక్షేమం కోసం ప్రజల సమస్యలు తెలుసుకునేందుకు తాము ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటామన్నారు.

**గ్రామ సభలో ఉపాధి హామీ పని పై ప్రత్యేక చర్చ**

గ్రామసభ సందర్భంగా గ్రామంలో ఉపాధిహామీ పని జరుగుతున్న తీరుపై ప్రత్యేక చర్చ నిర్వహించారు. గ్రామంలో ఉపాధి హామీ కింద చేపట్టవలసిన పనులు, చేయవలసిన ప్రదేశాలను గ్రామస్తుల సూచనల ఆధారంగా నిర్ధారించారు. ఇంకుడు గుంతల నిర్మాణం, పెంపుడు జంతువుల కోసం షెడ్ ల నిర్మాణం, తోటల పెంపకం వంటి పనులకు ఉపాధి హామీ పథకం ద్వారా ప్రత్యేక నిధుల మంజూరు ఉందని ఈ అవకాశాన్ని గ్రామస్తులు, రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఆసక్తి గలవారు జాబ్ కార్డుతో గ్రామపంచాయతీలో సంప్రదించాలని సూచించారు. కార్యక్రమంలో సర్పంచ్ సునితా మహిపాల్, ఉప సర్పంచ్ పెంటయ్య, కార్యదర్శి నాగరాజు, వార్డు మెంబర్లు కవిత-ప్రభు, లక్ష్మి-సదానందం, మోహన్, రమాదేవి-దుర్గయ్య, బాలక్రిష్ణ, మాదవ్ రెడ్డి, శివచెందర్, మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ప్రవీణ్ ముదిరాజ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వీరేశం, మాజీ ఎంపిటిసి బాలయ్య, మాణయ్య, భూమయ్య, యువ నాయకులు బాల్ రాజ్, నాగభూషణం, మచ్చెందర్, ఆంజనేయులు, మహేష్, రమేష్, నవీన్, ప్రవీణ్, బిజెపి పార్టీ గ్రామ అధ్యక్షులు రమేష్, గ్రామ పెద్దలు వెంకయ్య, అంజయ్య, పోచయ్య, శంకరయ్య లతో పాటు గ్రామ వివిధ విభాగాల నుండి మహిళా సంఘాల వీఓలు, ఆశా వర్కర్లు, ఫీల్డ్ అసిస్టెంట్ తదితరులు పాల్గొన్నారు.

# ఆక్స్ఫర్డ్ హైస్కూల్లో ఘనంగా 'జ్ఞానోత్సవం'

**- అలరించిన చిన్నారుల అక్షర కేలులు**

**- ఆకట్టుకున్న హై స్కూల్ విద్యార్థుల విజ్ఞాన ప్రదర్శనలు ... - జ్ఞానోత్సవంలో భారీగా పాల్గొన్న తల్లిదండ్రులు, పట్టణ ప్రజలు**



**అందోలు, జనవరి30, (ప్రజాజ్యోతి):** ఆక్స్ఫర్డ్ హైస్కూల్లో జ్ఞానోత్సవం (విస్డం ఫెస్ట్) తొలిరోజు ఘనంగా జరిగింది. చిన్నారులు అక్షరాలతో అందమైన ఆకృతులు తయారుచేసి ప్రదర్శించగా, హై స్కూల్ విద్యార్థులు విజ్ఞాన ప్రదర్శనలు చేస్తూ తమలో దాగి ఉన్న నైపుణ్యాన్ని అందరికీ చాటి చెప్పారు. అందోలు మండలం జోగిపేట పట్టణంలోని ఆక్స్ఫర్డ్ ప్రైవేటు పాఠశాల యాజమాన్యం విద్యార్థుల నైపుణ్యాన్ని వెలికి తీసేందుకు వారి ప్రతిభను చాటి చెప్పేందుకు తమ పాఠశాలలో 'విస్డం ఫస్ట్' పేరుతో శుక్రవారం జ్ఞానోత్సవం ప్రారంభించారు. రెండు రోజులపాటు జరిగే ఫెస్ట్ లో తొలిరోజు ప్రదర్శించిన విద్యార్థుల ప్రదర్శనలు పట్టణ ప్రజలను, విద్యార్థుల తల్లిదండ్రులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. విద్యార్థులు రూపొందించిన ప్రాజెక్టుల గురించి ఒక్కొక్కటిగా వివరిస్తూ ఉంటే సందర్శకులు విద్యార్థుల ప్రాజెక్టుల గురించి అడిగి తెలుసుకున్నారు. ప్రీప్రైమరీ, ప్రైమరీ విద్యార్థులు అక్షరాలతో అల్లికలు వేసి కళాకృతులను రూపొందించారు. చిన్నారుల చిట్టి చేతుల్లో రూపుదిద్దుకున్న అక్షర కళాకృతులు సందర్శకులను ఎంతగానో అలరించాయి. హై స్కూల్ విద్యార్థులు రూపొందించిన శ్వాసకోశ వ్యవస్థ, మెదడు పనితీరు నాడీ వ్యవస్థ, సౌర వ్యవస్థ, భారతీయ నదీ వ్యవస్థ, వాతావరణంలోని పొరలు ఉపయోగాలు, జల విద్యుత్ ఉత్పాదన, భూకంప మాపని, ప్లాస్టిక్ నిషేధం, భూ సారాన్ని పెంచే పంచ గవ్య, రాకెట్ లాంచింగ్ వంటి ఎన్నో ప్రయోగాలు విద్యార్థులు వివరిస్తుంటే సందర్శకులు క్షుణ్ణంగా పరిశీలిస్తూ వాటి గురించి తెలుసుకున్నారు.

**అబ్బురపరిచిన బ్లడ్ గ్రూప్ నిర్ధారణ**

పాఠశాలలో జరుగుతున్న ఫస్ట్ లో భాగంగా సైన్స్ విద్యార్థులు బ్లడ్ గ్రూప్ నిర్ధారణ ను ప్రయోగాత్మకంగా చేసి చూపించడం సందర్శకులను అబ్బురపరిచింది. విద్యార్థులు బ్లడ్ గ్రూప్ నిర్ధారణకు అవసరమయ్యే పరికరాలను ఉపయోగించి సందర్శకుల నుండి చిన్న రక్తం చుక్క సేకరించి, దానిని గ్లాస్ పై ఉంచి, కొన్ని కెమికల్స్ ఉపయోగించి మీది ఫలానా గ్రూప్ రక్తం అంటూ చెప్పడంతో అవాక్కవడం సందర్శకులవంతయింది. పిల్లలకు సరైన అవకాశాలు కల్పిస్తే అద్భుతాలు చేసి చూపిస్తారని ఈ సందర్భంగా సందర్శకులు విద్యార్థుల ప్రదర్శనలను, వారి ప్రతిభను మెచ్చుకుంటూ అభినందించారు. కాగా రెండు రోజుల విస్డం ఫెస్ట్ లో భాగంగా శనివారం కూడా విద్యార్థుల ప్రాజెక్టులను ప్రదర్శనలో ఉంచనున్నట్లు పట్టణ, పరిసర ప్రాంతాల ప్రజలు విస్డం ఫెస్ట్ లో పాల్గొని విద్యార్థుల ప్రతిభను గుర్తించాలని పాఠశాల యాజమాన్యం ఓ ప్రకటనలో పేర్కొన్నారు.

